చలివేంద్రాన్ని వినియోగించుకోవాలి

ఇంద్రవెల్లి: చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్

ఇంద్రవెల్లి, మార్చి 31 : చలివేంద్రాన్ని ప్రజలు వినియోగించుకోవాలని బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మండల కోఆప్షన్ సభ్యుడు మీర్జా జిలానిబేగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి తీవ్రత నేపథ్యంలో చలివేంద్రం ద్వారా ప్రజలకు చల్లటి నీరు అందించడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మారుతిపటేల్‌డోంగ్రే, అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండలాధ్యక్షుడు సోన్‌కాంబ్లే మనోహర్, మండల ప్రధానకార్యదర్శి వాగ్మారే కామ్ రాజ్, మాజీ వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ సత్యానంద్, నాయకులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

ఉట్నూర్, మార్చి 31: బీఆర్ఎస్ కార్యకర్త లకు తాము ఎల్లప్పుడు అండగా ఉంటామని ఆ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ అన్నారు. దస్తురా బాద్ మండలం రేవోజిపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు నాగరాజు, లచ్చన్న ఖానాపూర్‌లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించేందుకు పని చేయాలని ఆయన సూచించారు.

ముమ్మరంగా మొక్కల పెంపకం

- బోథ్ మండలంలోని జీపీల్లో 33 నర్సరీలు ఏర్పాటు
- 3.43లక్షల మొక్కలు పెంపకం

నర్సరీలో మొక్కల పెంపకం కోసం ఏర్పాటు చేసిన బెడ్లు

బోథ్, మార్చి 31 : హరితహారం కోసం మొక్కల పెంపకాన్ని ముమ్మరం చేశారు. ప్రతి నర్సరీలో మొక్కల పెంపకాన్ని చేపట్టారు. వానకాలంలో నాటేందుకు వీలుగా పెంచుతున్నారు. బోథ్ మండలంలోని 33 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద నర్స రీలు ఏర్పాటు చేశారు. ఒక్కో జీపీలో 10 వేల మొక్కల పెంపకాన్ని లక్ష్యంగా పెట్టుకున్నారు. మొత్తం 3,43,900 మొక్కలు పెంచాలని నిర్దేశించుకున్నారు. ఇప్పటికే మట్టి ఫిల్లింగ్ పనులు, విత్తనాలు వేయడం వంటి పనులు పూర్తయ్యాయి. పూల మొక్కలైన గులాబీ, మందారం, మల్లె, పారిజాతం, నీడనిచ్చే గుల్‌మోహర్, సీమచింత, గుమ్మడి, టేకు, పండ్ల జాతులైన నిమ్మ, జామ, దానిమ్మ, సీతాఫలం, అంజీర్, బొప్పాయి వంటి మొక్కలు పెంచుతున్నారు. కొన్ని నర్సరీల్లో ఇప్పటికే మొక్కలు మొలకెత్తాయి. మరికొన్ని చోట్ల మొలకెత్తే దశలో ఉన్నాయి. ఎంపీడీవో రమేశ్, ఏపీవో జగ్దేరావు ఎప్పటికప్పుడు నర్సరీలను సందర్శించి మొక్కల పెంప కాన్ని పర్యవేక్షిస్తున్నారు. హరితహారం కార్యక్రమం మొదలుకు సుమారుగా (జూలై మొదటి వారంలో మొక్కలు నాటే అవకాశం) మరో 90 రోజుల గడువు మాత్రమే మిగిలి ఉండడంతో మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించారు. పంచాయతీల వారీగా పెంచు తున్న మొక్కలను అదే జీపీలో నాటేందుకు వీలుగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

నర్సరీలను ఎప్పటికప్పుడు సందర్శిస్తున్నాం...

33 గ్రామ పంచాయతీల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను ఎప్పటికప్పుడు సందర్శిస్తున్నాం. తగు సూచనలు, సలహాలు అందిస్తున్నాం. క్షేత్రస్థాయిలో టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లను సమన్వయం చేసుకొని పర్యవేక్షిస్తున్నాం. ప్రతి నర్సరీలో పది వేల మొక్కలు పెంచి అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటున్నాం.

- జగ్దేరావు, ఏపీవో, బోథ్

నవోదయకు విద్యార్థుల ఎంపిక

బైరి సహస్ర

హరిప్రసాద్

బోథ్, మార్చి 31 : బోథ్‌లోని నాగభూషణం ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆదివారం ప్రకటించిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటారు. బైరి సహస్ర, హరిప్రసాద్ కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్‌నగర్‌లో గల జవహర్ నవోదయ పాఠశాలకు ఎంపికయ్యారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రిన్సిపాల్ కిశోర్‌కుమార్, ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

గర్భిణులకు వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

భీంపూర్, మార్చి 31 : భీంపూర్ పీహెచ్‌సీలో డాక్టర్ కౌస్తుభ, వైద్య సిబ్బంది ఆదివారం గర్భిణులకు వైద్య పరీక్షలు చేశారు. పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. సర్కారు దవాఖానలో నేత్రసవాలు చేయించుకోవాలని వైద్యాధికారి నిఖిల్‌రాజ్ సూచిం చారు. . సిబ్బంది జ్ఞానేశ్వర్, గంగాధర్, సుజాత, సరస్వతి, జనా బాయి పాల్గొన్నారు.

పారిశుధ్య నిర్వహణపై దృష్టి సారించాలి

- డివిజన్ పంచాయతీ అధికారి ప్రభాకర్
- మహాగావ్ సెగ్రిగేషన్ షెడ్డు అరలకు మరమ్మతులు
- 'నమస్తే తెలంగాణ' కథనానికి స్పందన

మహాగావ్‌లో సెగ్రిగేషన్ షెడ్డుకు మరమ్మతు చేయిస్తున్న డివిజన్ పంచాయతీ అధికారి ప్రభాకర్

నార్నూర్, మార్చి 31 : పల్లెల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని డివి జన్ పంచాయతీ అధికారి ప్రభాకర్ పంచా యతీ కార్యదర్శులకు ఆదేశించారు. బుధ వారం 'నమస్తే తెలంగాణ'లో ప్రచురితమైన అధ్వానం..నిర్వహణ లోపం అనే కథనానికి పంచాయతీ రాజ్ శాఖ అధికారులు స్పందిం చారు. మహాగావ్ గ్రామ పంచాయతీని సంద ర్శించి సెగ్రిగేషన్ షెడ్డుకు మరమ్మతు చేయిం చారు. పారిశుధ్య నిర్వహణపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యక్రమాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్ప వని హెచ్చరించారు. గ్రామాల్లో తలెత్తిన సమ స్యను తక్షణమే పరిష్కరించాలని లేదా ఉన్న తాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచిం చారు. ప్రజలు ఇబ్బంది పడకుండా అందు బాటులో ఉండేలా చూడాలన్నారు. ఆయన వెంట ఎంపీవో ఆనంద్, పంచాయతీ కార్య దర్శి శంకర్ ఉన్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలి

ఇంద్రవెల్లి, మార్చి 31: పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ రాష్ట్ర నాయ కుడు బాదవత్ పుర్ణచందర్‌నాయక్ పిలుపుని చ్చారు. ఆదివారం దస్నాపూర్ గ్రామ పంచా యతీ పరిధిలోని కోయల్‌పాండ్రిలో ఆదివాసీ గిరిజన నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు ఎల్లప్పుడు అండగా నిలువాల న్నారు. దేశంలో ఏ ప్రభుత్వం ప్రజలకు అమలు చేయని సంక్షేమ పథకాలను కేసీఆర్ ప్రభుత్వం పదేండ్లు అందించిందన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల అభివృద్ధిని పట్టుంచుకోవడం లేదన్నారు. ఆ రెండు పార్టీలకు చెందిన వైఫ ల్యాలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, ఆదివాసీ గిరిజన నాయకుడు పుర్కా చిత్రు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి

కడెం, మార్చి 31: వాహనదారులు ప్రమా దాల నివారణ కు నిబంధనలు పాటించాలని ఖానాపూర్ సీఐ సైదారావు సూచించారు. కడెం మండలకేంద్రంలోని పోలీస్ స్టేష న్‌లో వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వ హించారు. వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ప్రయాణి కులను గమ్యసానాలకు సురక్షితం గా చేర్చా లన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు న డపరాదని, ద్విచ్రక వాహనదారులు తప్ప నిసరిగా హెల్మెట్ ,కారు నడిపేవారు సీట్‌బెల్ట్ ధరించాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దన్నారు. వాహన ధ్రువీ కరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. అతివే గం ప్రమాదకరమ న్నారు. కడెం ఎస్ఐ కృష్ణసాగర్‌రెడ్డి, పో లీస్ సిబ్బంది, వాహనదదారులు, తదితరులు న్నారు. .

అయ్యో పాపం..ఉపాధి కూలీలు

- నీడ, నీళ్లు, మెడికల్ కిట్లు లేక ఇబ్బందులు

చెట్టు నీడను ఆశ్రయించిన ఉపాధి కూలీలు

నార్నూర్, మార్చి 31 : గ్రామాల్లో జీవన ప్రమణాలు మెరుగుపర్చాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరికీ సంవత్సరంలో 100 రోజులు పని కల్పించాలనే ఆలోచనతో 2005 సెప్టెంబర్ 7న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు చేశారు. 2006 ఫిబ్రవరి 2వ తేదీన మొదటిసారి ప్రారంభించిన ఈ చట్టం దేశం లోనే చట్టబద్ధత కలిగిన ఏకైక పథకంగా పేరు గాంచింది. ఈ పథకానికి అవసరమైన నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చు చేసి గ్రామాల్లో ఉన్న వారికి జీవనోపాధి కోసం పనులు చేయిస్తోంది. నార్నూర్, గాదిగూడ మండలాల పరిధిలోని దాదాపు అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనులు జరుగుతు న్నాయి. ఈ పనుల్లో ముఖ్యంగా చెరువులో పూడికతీత, మట్టికట్టలు పోయడం, మట్టిరోడ్ల నిర్మాణం, నర్సరీల నిర్వహణ వంటి పనులు క్షేత్ర సహాయకులు దగ్గరుండి చేయిస్తారు. నార్నూర్, గాదిగూడ మండలాల వ్యాప్తంగా కూలీలు పనులకు వెళ్తున్నారు. కొద్దిపాటి వ్యవ సాయం ఉన్న చిన్నకారు రైతులు, దినసరి కూలీలు, నిరుద్యోగులు రేపటి అవసరాల కోసం ఉపయోగపడతాయని ఆశగా ఉపాధి హామీ పనికి వెళ్తున్న వారికి మూడు నెలలుగా డబ్బులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తు న్నారు. ఎండలు పెరగడంతో పొద్దునే పని ప్రదేశానికి వచ్చి 12:30 గంటల వరకు పని చేస్తున్నారు. పని ప్రదేశంలో తాగునీరు, టెంట్ ఏర్పాటు, మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచి కనీస సదుపాయాలు కల్పించాల్సిన అధికారులు సమకూర్చడం లేదు. ఉపాధి హామీ పనులకు మంజూరైన నిధుల్లో 60 శాతం వేతనాలు, 40 శాతం పనిముట్లకు విని యోగించాలనే నిబంధన ఉపాధి హామీ చట్టంలో ఉన్నప్పటికీ పనిముట్లు అందిం చడం, మౌలిక సదుపాయాలు కల్పించడం పూర్తిగా మార్చిపోయారు. గతంలో కూలీలకు గడ్డపారలు, పారలు, బోచ్చలు అధికారులు ఇచ్చేవారని పని ప్రదేశంలో టెంట్ ఏర్పాటు చేసి తాగునీరు సరఫరా, మెడికల్ కిట్లు అందు బాటులో ఉంచేవారని ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నారు. ప్రజాపాలన అంటున్న కాంగ్రెస్ ప్రభుత్వమైనా ఉపాధి హామీ పనులకు అవసరమైన సామగ్రి, మౌలిక సదుపాయాలు కల్పించి పనికి డబ్బులు త్వరగా అందేలా చర్యలు తీసుకోవా లని కోరుతున్నారు.

మజ్జిగ పంపిణీ

ఎదులాపురం, మార్చి 31 : ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని ఆర్టీసీ బస్టాండ్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం 300 మంది ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్టీసీ మేనేజర్ వీఆర్ కృష్ణ, రిజర్వేషన్ ఇన్‌చార్జి హుస్సేన్, లయన్స్ క్లబ్ సభ్యులు మధుసూదన్‌రావు, రమాకాంత్ రావు, విశ్వాస్, నరేందర్, సత్యనారాయణ, రవీంద్ర, దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

వైద్య వృత్తిలో నైతిక విలువలు పాటించాలి

రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యుడు ఎగ్గన్న శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్

ఎదులాపురం, మార్చి 31 : వైద్యంలో నైతిక విలువలు పాటించాలని రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యుడు ఎగ్గన్న శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆదిలాబాద్‌లోని మెడికల్ కళాశా లలో ఎంబీబీఎస్ తుది సంవత్సరం విద్యార్థు లకు వైద్యంలో నిబంధనలు, నైతిక విలువ లపై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. రోగులకు వైద్య సేవలం దించేటప్పుడు పాటించాల్సిన నిబంధనలు, నిస్వార్థ సేవలు గుర్తించుకోవాలన్నారు. అనం తరం రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, ఎంబీబీ ఎస్ విద్యార్థులు రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ సభ్యుడు ఎగ్గన్న శ్రీనివాస్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.

రేవోజిపేటలో బస్సుకోసం వేచి చూస్తున్న ప్రయాణికులు, విద్యార్థులు

బస్టాండ్ లేక.. ఎండలోనే జనం

దస్తురాబాద్,మార్చి 31: అసలే ఎండలు ముదురుతున్నాయి. మండలంలోని కొన్ని గ్రామాల్లో బస్టాండ్లు లేకపోడంతో రోడ్డు పైన ఉండలేక ప్రయాణికులు, విద్యార్థులు చెట్ల కింద, కిరాణా దుకాణాల వద్ద ఉండి బస్సుల కోసం వేచి చూస్తున్నారు. మండలంలోని రేవోజిపేట, గొడిసేర్యాల ఎక్స్ రోడ్డు, మున్యాల తండా ప్రజలు బస్టాండ్ లేక ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారు. ఇక మండల కేంద్రంతో పాటు, మున్యాల, పెర్కపల్లె గ్రా మాల్లో బస్టాండ్లు ఉన్నా, వినియోగంలో లేవు. సంబంధిత అధికారులు స్పందించి, బస్టాండ్లు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, విద్యా ర్థులు కోరుతున్నారు.

బ్రిడ్జి సరే.. రోడ్డేది..?

- కరంజి(టీ) నుంచి గుబిడి వరకు రోడ్డు పూర్తయితే 52 గ్రామాల ప్రజలకు మేలు

కరంజి(టీ) నుంచి గుబిడి వరకు నిర్మించాల్సిన రోడ్డు

భీంపూర్, మార్చి 31 : భీంపూర్ మండలం సావర్గాం నుంచి కరంజి(టీ) వరకు, అక్కడి నుంచి పెన్ గంగ ఒడ్డున గుబిడి గ్రామం వరకు 8 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రూ. 6 కోట్లు మంజూరయ్యాయి. ఈ పనులు ప్రారంభించ డంలో జాప్యం జరుగుతున్నది.

బ్రిడ్జితో చిరకాల సమస్య దూరం ..

టేకిడిరాంపూర్ వాగుపై కేసీఆర్ ప్రభుత్వం రూ.26 కోట్లతో బ్రిడ్జిని నిర్మించింది. దీంతో ఇప్పుడు గుబిడి, టేకి డిరాంపూర్, కొజ్జన్‌గూడ సహా ఆ వైపు ఉన్న మహారాష్ట్ర లోని పింపర్‌షిండే గ్రామస్తులకు వానకాలంలో సుల భంగా రాకపోకలు సాగించే అవకాశం ఏర్పడింది. అయితే రూ.6 కోట్లతో మంజూరైన 8 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణ పనులు ఇంకా ప్రారంభం కాలేదు. బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ ఇటీవల కరంజి, గుబిడి రోడ్లు పూర్తి చేసి తీరుతామని స్పష్టమైన హామీ ఇచ్చారు.

కరంజి నుంచి టేకిడిరాంపూర్ మధ్య నిర్మించిన బ్రిడ్జి

రెండు నెలల్లోనే పనులు పూర్తయితే మేలు ..

ఏప్రిల్, మే, జూన్ నెలల్లోనే కరంజి, గుబిడి రోడ్ల నిర్మాణాలు పూర్తయితే బాగుంటుందని 52 గ్రామాల ప్రజలు కోరుతున్నారు. వానకాలం వస్తే ఈ పనులు మళ్లీ ఆరు నెలలు వాయిదా పడుతుందని భావిస్తున్నారు.

ఎమ్మెల్యే మాటపై నమ్మకం ఉంది

మా గుబిడి రోడ్డు అనేది ఏడేండ్లుగా ఉన్న సమస్య. కేసీఆర్ సార్ హయాంలోనే మాకు బ్రిడ్జి నిర్మించి ఇచ్చిండ్రు. బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ మాకు మాట ఇచ్చిండ్రు. ఎంత కష్టమైనా కరంజి నుంచి గుబిడి వరకు రోడ్డు నిర్మించి తీరుతాం. ఆయన మాటపై మాకు పూర్తి నమ్మకం ఉంది. అయితే వాన కాలం రాకముందే ఈ రోడ్డు పూర్తయితే బాగుంటుంది . ఈ విషయాన్ని అధికారులు గమనించాలి .

-తూడి హన్మాండ్లు, రైతు, గుబిడి

కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవాలి

మా గుబిడి గ్రామస్తులందరూ 50 ఏండ్ల నుంచి రోడ్డు, బ్రిడ్జి కోసం తండ్లాడు తున్నాం. కేసీఆర్ ప్రభుత్వం వచ్చాక మా గ్రామానికి కళ వచ్చింది. కరంజి- గుబిడి నడుమ వాగుపై బ్రిడ్జి నిర్మించారు. అయితే రోడ్డు నిర్మాణానికి ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పట్టించుకోవాలి . గుబిడి రోడ్డు గురించి శ్రద్ధ చూపు తున్న ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌కు అందరం కృతజ్ఞతలు చెబుతున్నాం.

-గడ్డం భూమారెడ్డి ,రైతు, గుబిడి, భీంపూర్ మండలం

ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 31: జిల్లా కేంద్రం లోని ఇందిరానగర్ కూరగాయల మార్కెట్ వద్ద సీ ఈఈ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వాడ కంతో కలిగే అనర్థాలపై కళా ప్రదర్శన నిర్వ హించారు. ఈ సందర్భం గా సభ్యులు ప్లాస్టిక్ వాడకం వల్ల వచ్చే దుష్పరిణామా లపై అవగాహన కల్పించా రు. ప్లాస్టిక్ ను నిషేధించి చేతి సంచులను వాడాలని అవగా హన కల్పించారు. కార్యక్రమంలో సంస్థల ప్రతినిధులు, కళాకారులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న కళాకారులు

గుర్తు తెలియని వ్యక్తి మృతి

సోన్, మార్చి 31: నిర్మల్ పట్టణంలోని విశ్వనాథ్‌పేట్ కాలనీలో నాలుగైదు రోజులుగా భిక్షాటన చేస్తున్న ఓ వ్యక్తి ఆదివారం మృతి చెం దినట్లు నిర్మల్ రూరల్ ఎస్ఐ సాయికుమార్ తెలిపారు. పోలీసులు తెలిపి న వివరాల ప్రకారం.. విశ్వనాథ్‌పేట్‌లో నాలుగైదు రోజుల నుంచి ఓ వృద్ధుడు భిక్షాటన చేసి అక్కడ ఓ దుకాణం వద్ద పడుకుంటున్నాడు. ఆదివారం ఉదయం మృతి చెంది ఉండడంతో, స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. వృద్ధుడి వయస్సు సుమారు 70-75 సంవత్సరా ల వయస్సు ఉందని, నలుపు గోధుమ కలర్ చెక్స్ షర్ట్, నిక్కర్ ధరించి ఉన్నట్లు చెప్పారు. సమాచారం తెలిస్తే నిర్మల్ రూరల్ పోలీస్ స్టేషన్, ఫోన్ నంబర్ 8712659515లో సంప్రదించాలని కోరారు.

ఘనంగా ఈస్టర్ వేడుకలు

ఎదులాపురం,మార్చి 31: జిల్లా వ్యాప్తంగా క్రైస్తవులు ఆదివారం ఈస్టర్ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఆదిలా బాద్‌లోని రవీంద్రనగర్‌లో గల సీఎస్ఐ చర్చిలో ఆదివారం తెల్ల వారుజాము నుంచి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఏసు పున రుత్థానమును గుర్తు చేసుకుంటూ పాటలు పాడారు. చర్చి ఫాస్టర్లు ఈస్టర్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

ఉట్నూర్ రూరల్, మార్చి 31: మండలంలోని లక్కారం బేతెస్థ చర్చిలో ఫాస్టర్ డేనియల్, గంగన్నపేట్‌లోని మోరియా చర్చిలో ఫాస్టర్ రాజరత్నం, శ్యాంపూర్ సీఎస్ఐ చర్చిలో శ్యాముల్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అదేవిధంగా దంతన్‌పల్లి, బిర్సాయిపేట్, పులి మడుగు గ్రామాల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

గుడిహత్నూర్, మార్చి 31 : బాధిత కుటుంబ సభ్యులకు పోలీసు శాఖ అండగా ఉంటుందని ఎస్సీ గౌష్ ఆలం అన్నారు. మహా శివరాత్రి పండుగ సందర్భంగా నేరడిగొండ మండల పరిధిలోని కుంటాల జలపాతం వద్ద విధులు నిర్వహిస్తుండగా గుడిహత్నూర్ మండలం సీతాగోంది గ్రామానికి చెందిన మార్కండేయ గుండె పోటుతో మృతి చెందాడు. బాధిత కుటుంబ సభ్యులను ఆది వారం ఆయన పరామర్శించి ఆర్థిక సాయం కింద రూ.2 లక్షలు అందజేశారు. ఆదిలాబాద్ జిల్లా అసోసియేషన్ ద్వారా 50 వేల చెక్కును భార్య సుజాత, కొడుకు నిఖిల్‌కు అందజేశారు. మార్కం డేయకు ప్రభుత్వ పరంగా అందించే లబ్ధి త్వరగా చేకూరేవిధంగా జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లును ఆదేశిం చారు. ఇక్కడ సిబ్బంది శ్రీనివాస్, రవి, రమేశ్, సత్యం, దయా కర్, మోహన్, సంజీవ్, వెంకటరమణ ఉన్నారు.

బాసర ఆలయంలో దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్

రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు

బాసర, మార్చి 31 : బాసర సరస్వతీ ఆలయంలో దేవాదాయ శాఖ అదనపు కమిషనర్ కృష్ణవేణి ఆ దివారం తనిఖీ నిర్వహిం చారు. లడ్డూ, పులిహోర తయారు చేసే స్టోర్ రూంను పరిశీలించి, అక్కడి సామగ్రి, నాణ్యత, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. అనం తరం ఈవో కార్యాలయంలో పలు రికార్డు లు, పత్రాలను పరిశీ లించారు. నివేదికలను ప్రభు త్వానికి సమర్పించనున్నట్లు సమా చారం. ఈ తని ఖీ కార్డుల పరిశీలన మీడియాకు తెలియకుండా చాలా గోప్యంగా నిర్వహించారు. ఈమె వెంట ఏవో విజయరా మరావు, ఏఈవో సుదర్శన్ తదితరులున్నారు.

చెరువులో దూకి ఒకరి ఆత్మహత్య

లోకేశ్వరం, మార్చి 31: మండలంలోని బిలోలి గ్రామానికి చెందిన జో గోల ప్రశాంత్ (24) చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీ సులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రశాంత్ కొన్ని నెల లుగా మద్యానికి బానిసై ఇంట్లో గొడవపడేవాడని, శనివారం కూడా మద్యం తాగి గొడవకు దిగాడని తెలిపారు. ఈ క్రమంలో ప్రశాంత్ ఇంటి నుంచి బయటకు వెళ్లిపోయి గ్రామ చెరువులో దూకి ఆత్మహత్య చేసుకు న్నాడు. భార్య సౌజన్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యా ప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.